## A Great Loss to Telugu Community!



We regret to inform that Dr. Parinam Srinivasa Rao, Life Member of TFAS, passed away on March 22. Dr. PS Rao lived in West Nyack, NY. He is survived by wife Lakshmi, son Ramakanth (wife Ramya and Rishi), second son Narasingrao (wife Rani and Rajiv), and daughter Lakshmi.

Dr Rao was from Vijayanagaram, studied M.Sc. and Ph.D. from Benares Hindu University and came to US for Post-Doctoral work. Dr. Rao was a scientist by career and worked at St. Vincent Hospital, Worcester, MA, St. Louis University, New York University, Montefiore Medical Center, Long Island Jewish Medical Center, and Albert Einstein College of Medicine. Patent: CK-MB Heart Diagnostic kit (1973). Achievements: First to demonstrate and Trap solvated Electron (1959); First to show that free radicals, antioxidants play important role in medicine (1974).

Dr. Rao was very active in the cultural organizations TLCA, TFAS, and TANA and served the community in many ways. He wrote stories, dramas, and essays in Telugu magazines including many articles in our Telugu Jyothi. Dr. Rao published books in Telugu: “amerikAlO mUDu taRAlu (Three generations in America)”, “pariNam vAri padi sUtra parampaaralu” (Parinam’s 10 principles), and “amerikAlO vRuddhApyam” (Graying in America). He started a newsletter with advice to seniors on various retirement issues. Dr. Rao organized parties at his house to celebrate festivals and Christmas and included discussions of community issues at every party. ATA recognized Dr. Rao for his community service at their 2004 conference in Chicago.

And the admirable fact was that the most recent achievements of Dr. Rao occurred after he recovered from a stroke! He always maintained a positive attitude and did not allow his physical disability come in the way of service to the community.

Below is an article Dr. Rao wrote for the Telugu Jyothi Special Issue published in April 2008 with ‘prema’ as the theme. We could not publish his article at that time.

## మనది నిబంధనల ప్రేమా లేక నిష్కల్మష ప్రేమా?

– పరిణం శ్రీనివాస రావు, నాన్యుయెట్, NY

‘ప్రేమ‘ అనే విషయం గురించి చెప్పుకోవడం కానీ, వ్రాయడం కానీ అంత సులువు కాదు. అందులో, బహిరంగంగా వ్యాఖ్యానించడం అలవాటు లేని మనకు. అదీ కాక అనేక రకాల ప్రేమలున్నాయి. ఫామిలి, పేరెంట్స్, బంధుమిత్రులేకాక, మ్యూజిక్, ఆటలు, వ్రాతలు, పదవులు, పాలిటిక్స్, ట్రావెల్, జూదం, తాగి-తందనాలాడ్డం, గాసిప్పింగ్, ఇలా ఎన్నయినా ఉదహరించవచ్చు. కనుక ఇప్పుడు దేని గురించి వ్రాయడం అన్నది కూడా ఒక సమస్యే! దాదాపు 50 సంవత్సరాలు ఈ దేశంలో ఉన్న మనకు ఇక్కడి స్వానుభవం ఒకటి ఇప్పుడు ఉదహరించడం సబబు.

ఇది జరిగి సుమారు 12-13 ఏళ్ళయింది. క్రిస్టమస్ ఈవ్ నాడు ఇంట్లో సందడంతా చెదరగొట్టి, గిఫ్ట్ ఇంకా విప్పకుండానే నాకు స్ట్రోక్ వచ్చి ఓ నెల రోజులు హాస్పిటల్ లో గడిపి కోలుకున్న తరువాత నేను ‘రీహాబ్‘ లో వున్న రోజులవి. ప్రతి రోజూ మా ఆవిడ స్విమ్మింగ్ పూల్ కు తీసుకెళ్ళి, బట్టలు మార్చి, నా ఎక్సర్ సైజ్ పూర్తి అయ్యేదాకా ఓ గంట బెంచిమీద కూర్చుని వాచ్ చేసి, తరువాత ఇంటికి తీసుకెళ్ళేది. ఈ రొటీన్ రోజూ చూస్తున్న మరో రీహాబిలేటర్ నెలరోజులు చూసి, వుండబట్టలేక ఒక రోజు నా దగ్గరకు వచ్చి రంగురంగుల శారీ కట్టుకుని వచ్చే లేడీ మీ మిసెస్ యేనా? ఎంత ఓపిక, రోజూ వచ్చి కూర్చుని అన్ని పనులూ చెయ్యడం, ఆ పేషెంన్స్, శాంతం, టాలరెన్స్ వున్న వ్యక్తిని మేమిక్కడ చూడనేచూడం. నా ఫియాన్సే నాకు స్ట్రోక్ వచ్చిన మర్నాటినుంచీ రావడం మానేసింది. ఎక్కడ వుందో కూడా తెలియదు. జాన్ పెళ్ళాం సంగతి సరే సరి. స్ట్రోక్ వచ్చిన నెల్నాళ్ళకే విడాకుల నోటీస్ పంపించింది. ఇద్దరు ఎదిగిన పిల్లలు వున్నారు కూడా. ఎవ్వరూ చూడ్డానికయినారారు. ఆ MS లేడీని చూడు, ఆవిడ మొగుడు ఎప్పుడూ రాడు. ఎక్కడున్నాడో కూడా తెలుయదంటుంది. అప్పుడే నాలుగేళ్ళయిందట.

మీరు చాలా అదృష్టవంతులు. మీమిసెస్ ఒక్క రోజు కూడా విసుక్కోవడం కాని, చీదరించుకోవడం కాని నేను చూడలేదు. నేను వచ్చే జన్మలో మీదేశం పిల్లనే పెళ్ళి చేసుకుంటాను. మీ ఇండియన్స్ దగ్గరనుంచి మేము నేర్చుకోవలసినవి చాలా వున్నాయి. అందులో ప్రేమ ఒకటి. మీ వాళ్ళకి ప్రేమంటే ఏమిటో తెలుసు. మాలాగ బహిరంగంగా చెప్పుకొంటూ డబ్బు కోసం, పదవి కోసం చూపే తాత్కాలిక ప్రేమకన్నా, నిశ్చలమైన నిరంతర ప్రేమ మీది. కష్ట సుఖాలని సమంగా పంచుకోవడం అన్నాడు అనుభవశాలి. ఆయన మాటలు విన్న తరువాత నాకూ అనిపించింది అందులో ఎంతో నిజం వుందని మనం ఎప్పుడూ భార్యని నలుగురిముందు అభినదించడం కాని, వాళ్ళ అందం, నగలు, కట్టు-బొట్టు గురించి పొగడడం కాని చెయ్యం. వాళ్ళూ పట్టించుకోరు. ఇక్కడి వాళ్ళు రోజు కొకసారయినా "ఐ లవ్ యూ హనీ" అనకపోతే తప్పు పట్టించుకుంటారు. నిజానికి మనం పెళ్ళిలో సప్తపదిలో వేసిన ఏడు అడుగులు, చేసిన ప్రమాణాలు (సఖ్యం సప్తపదీన ముచ్యతే) మనం జీవితాంతం పాటిస్తాం.

ఇక్కడివీళ్ళూ మారేజ్ డే నాడు "అంటిల్ డెత్ డూ అజ్ ఎపార్ట్" అని చేసిన ప్రమాణాలు మరుసటి రోజునుంచే అంతగా పాటించకుండా త్వరలోనే వాటికి అర్థంలేకుండా చేస్తారు. మనవి నిబంధనల పెళ్ళిళ్ళు అయినా ఒక విధంగా నిర్మల, నిష్టి ప్రేమకు దారి తీసి నాంది పలుకుతాయి. పెండ్లి అయిన తరువాత మనం ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి, చిలకా-గోరింకల్లా కలసి మెలిసి జీవించడానికి తాపత్రయ పడతాం. మన ప్రేమలు "అన్ కండిషనల్". ఈర్ష్య లేనివి. అసలు నిజమైన ప్రేమను వర్ణించడం కష్టం. ప్రేమ అనేది సంగీత వాయిద్యం లాంటిది. సాంప్రదాయం, సంబంధం రెండూ ఇందులో ముఖ్యాంశాలు. వీటిని సమపాళ్ళలో మేళవించి వాయించితే అద్భుతమైన సంగీతం (ప్రేమ) పలుకుతుంది, వర్ధిల్లుతుంది. ఇంతకు పూర్వం కవులు ప్రేమ తరంగాలను గేయాలలో వర్ణిస్తే, మనం గద్య రూపంలో ఈ ఐ.టీ. కాలంలో ప్రియురాలినుంచి ఆశించే 10 సద్గుణాలను ఇలా వర్ణించవచ్చు. కరణేషు మంత్రీ, రూపేషు లక్ష్మీ, శయనేషు రంభా, కార్యేషు దాసీ, భోజ్యేషు మాతా, సంతాన లక్ష్మీ, శాంతమూర్తీ, క్షమయా ధరిత్రీ, షట్కర్మ యుక్తా కుల ధర్మపత్నీ అని...!